www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 9 జులై 2025





డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## హామీలు నెరవేర్చాలని నిరసన

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

ఎన్నికల ముందిచ్చిన హామీలను నెరవేర్చాలని సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ నిరసన తెలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం మోరి జెడ్‌పి పాఠశాల ఆవరణలో స్టూడెంట్ కిట్స్ పాయింట్ వద్ద సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తమ నిరసనలు తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరకపోతే త్వరలో విజయవాడ కేంద్రంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో బుంగ కిషోర్, రజనీ కుమారి, లక్ష్మీ భాయి, మాధురి, శాంతి, దివ్య, శ్రీనివాస్, సాగర్, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.



సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

# పిటిఎంను విజయవంతం చేయాలి

- కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ సమావేశంను (పిటిఎం) ఈ నెల 10న అన్ని అంశాలతో సుమారు 4గంటల పాటు విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల యాజమాన్యాలకు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాల యాజమాన్యాలతో మెగా పేరెంట్ మీట్ గురించి అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క ప్రణాళిక సన్నాహాలతో మెగా పేరెంట్ టీచర్ మీట్ నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడంలో భాగస్వాములు వహించాలని ఆయన సృష్టం చేశారు తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సంబంధాలను మెరుగుపరచడం, విద్యార్థుల అభ్యసన పురోగతిని చర్చించడం, పాఠశాల కార్య క్రమాలను తెలియజేయడం విద్యార్థుల సామర్థ్యాలపై అంచనా వేసి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల యొక్క సౌకర్యవంతమైన విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు అనువైన వేదికను ఏర్పాటు చేసు కోవాలని సూచించారు షెడ్యూల్ ప్రకారం ప్రారంభ సమయం, ప్రసంగాలు, చర్చా సమయాలు, విరామాలు, ముగింపు అంశాలపై సమయపాలన పాటించాలన్నారు.కార్యక్రమ నిర్వహణకు వివిధ పనులను పంచుకోవడానికి కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. తల్లిదండ్రులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేయా లన్నారు.పాఠశాల యాజ మాన్యం, ప్రధానోపాధ్యాయులు విద్యా నిపుణుల ద్వారా విద్య ప్రాముఖ్యత, పాఠశాల విధానాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి ప్రసంగాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క పురోగతి తదితర అంశాలపై తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల వ్యక్తిగత చర్చలకు సమయం కేటాయించా ల్సారు తల్లిదండ్రులు తమ సమస్యలను లేదా సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఒక వేదికను మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అందిస్తుందన్నారు. ఈ వేదిక విద్యార్థుల అభ్యస నానికి మరియు పాఠశాల అభి వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించా లన్నారు అమ్మపేరుతో మొక్కలు నాటడం, ఆటలపోటీలు, సహపంక్తి భోజనాలు ఇలా పండుగ వాతావరణంలో సమావే శాలను నిర్వహించాలన్నా రు .10న ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్ టీచర్ మీటింగులు ప్రారంభమవుతాయని. తల్లిదండ్రులు, ఇతర ప్రముఖలను పాఠశాలలకు ఆహ్వానిస్తారన్నారు. అక్కడ ఏర్పాటు చేసే ఓపెన్‌హౌస్ ఫొటోబూత్ వద్ద విద్యా ర్థులు, తల్లిదండ్రులు ఫొటో దిగుతారన్నారు.ప్రతివిద్యార్థి తల్లిదండ్రులతో సంబంధిత క్లాస్ టీచర్ ప్రత్యేకంగా సమావేశమై పిల్లల సమగ్ర పురోగతి కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తార న్నారు అదేసమయంలో తల్లికి వందనం పథకం, గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, పాజిటివ్ పేరెంట్ మీటింగ్, మనబడి మేగజైన్ తదితర అంశాల గురించి అవగా హన కల్పించాలన్నారు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అవుతామంటూ సామూహిక ప్రతిజ్ఞ చేయించా ల్సారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ సలీం బాషా, సమగ్ర శిక్ష ఎపిసి జి మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారి బివిఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి వి సోమశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

### అవగాహన కార్యక్రమం

**కొత్తపేట:** ఈ నెల 10న నిర్వహించే మెగా పేరెంట్ మీటింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్, తహశీల్దార్ పి.రాంబాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలు, ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మెగా పేరెంట్ మీటింగ్ లో అబ్జర్వర్ గా నియమించబడిన మండల స్థాయి అధికారులకు మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎ.ఒ. రెడ్డి, ఇఒపిఆర్‌డి సత్తిబాబు అగ్రికల్చర్ ఆఫీసర్, రెవెన్యూ డిటి పద్మ, ఆర్ఐ రవి, అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 సమావేశాన్ని పండగ వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ జి.మమ్మీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. **అంబాజీపేట:** ఈ నెల 10వ తేదిన నిర్వహించనున్న మెగా పేటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ పిలుపునిచ్చారు. అంబాజీపేట జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె మంగళవారం తనిఖీ చేశారు. ఆమె వెంట సమగ్ర శిక్షా ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ డి.రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్ర, రాష్ట్రాలు అమలు చేస్తున్న లేబర్ కోడ్ చట్టాలను ఉపసంహరించుకోవాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల పిలుపు మేరకు బుధవారం జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండల సిఐటియు శాఖ కోరింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిఐటియు కార్యా లయం వద్ద మంగళవారం వ్యవసాయ, కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు ఆధ్వర్యంలో సమ్మెకు అవసరమైన జెండాలు, ఫ్ల కార్డులు, ఫ్లెక్సీ బ్యానర్లు సిద్ధం చేయడంలో నిమగ్నమయ్యారు. సమ్మెలో వ్యాపార, వర్తక వాణిజ్య సంస్థలతో పాటు ప్రయివేట్, ప్రభుత్వ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలుసంస్థలు స్వచ్ఛందంగా మూసి వేసి మద్దతు తెలపాలని కార్మిక, ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కాయల వెంకటేష్, దొమ్మేటి వీర రాఘవులు, లక్ష్మణ రావు లతో పలు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమ్మె సామగ్రి తయారీ చేస్తున్న కార్మిక నేతలు

## మద్యం షాపు తొలగింపునకు చర్యలు

అంబాజీపేట మండల సమావేశంలో ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట బస్టాండ్ ఎదురుగా, మిషనరీ పాఠశాల సమీపంలోని మద్యం షాపు తొలగింపుకు చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఎంపిపి డి. వెంకటేశ్వర రావు అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. అంబాజీపేట బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న వైన్ షాపు వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతోందని, ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని ఎంపిటిసిల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్ సమావేశం దృష్టికి తీసుకోచ్చారు. బస్టాండ్ ఆవరణలోనే మందుబాబులు మద్యం తాగడం వల్ల రాత్రి సమయాల్లో మహిళా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. దీనిపై ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలో ఇసుకపూడి, కె.పెదపూడి పంచాయతీలలో నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకొన్నారని ప్రశాంత్ ఎంఎల్ఎ దృష్టికి తీసుకు



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న, ఎంఎల్ఎ గిడ్డి

వచ్చారు. పార్టీలకతీతంగా అన్ని పంచాయతీలలో నిధుల దుర్వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పలుసమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఏ సమస్యనైనా అధికారుల దష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ ఎంపిడిఒ ఎపిఎల్ నరసింహంను ఆదేశించారు. సమావేశంలో జడ్‌పిటిసి సభ్యుడు బూడిద వరలక్ష్మి, తహశీల్దార్ బి.చిన్నబాబు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జెవివి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

జనవిజ్ఞాన వేదిక రామచంద్రపురం రూరల్ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండల అధ్యక్షులు బి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం 'పెరుగుతున్న సాంకేతికత - తగ్గుతున్న ఉపాధి అవకాశాలు', పర్యావరణ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు మూఢనమ్మకాలు నిర్మూలన, సాంకేతికత ఆధారిత జీవన విధానాల ప్రసారం వంటి అంశాలపై అనేక వక్తలు విలువైన అభిప్రాయాలు వెలిబుచ్చారు. సమావేశంలో పసుపులేటి మెహర్



జన విజ్ఞాన వేదిక సమావేశంలో పాల్గొన్న నాయకులు

సుజాత, సంగీతం రామకృష్ణ సత్యరామ్, సమయవంతుల సతీష, నాగేంద, చేకుముకి రాజశేఖర్ , పేదపాటి నరసింహారావు, ఈశ్వర్ : మాడ సత్యనారాయణ, వారనసి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాలరాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అమలాపురం

అల్లవరం మండలం గోడిలంక పిహెచ్‌సికి ప్రభుత్వ వైద్య అధికారిగా డాక్టర్ బాలరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజును ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒ స్టాఫ్, పి హెచ్ సి స్టాఫ్, ఫీల్డ్ స్టాఫ్ ఘనంగా సత్కరించారు. బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేలా చూస్తానని అన్నారు .

## చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ప్రతి గ్రామం లో చెత్త నిల్వలు పేరుకుపోకుండా స్వచ్ఛతగా ఉండేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని డిపిఒ శాంతాలక్ష్మి సూచించారు మామిడికుదురు లో మంగళవారం ఆమె పర్యటించారు. అమలాపురం డిఎల్‌పిఒ బొజ్జిరాజు ఈదరాడలో పర్యటించారు. అక్కడ పారిశుద్ధ్య పనులు పరిశీలించారు కార్యక్రమాలలో కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తొలకరిలో విత్తన శుద్ధి తప్పనిసరి

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి పంట పండించే రైతులంతా విత్తనాలను తప్పనిసరిగా శుద్ధి చేయడం వల్ల అనేక వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి టివిఆర్.మణిద్వీప్ తెలిపారు. మండలంలోని నెలపర్తిపాడు గ్రామంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు నెరవేర్చాలని అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం(అవుట్ సోర్సింగ్ )ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు నగర పంచాయతి అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నగర పంచాయతి కార్యాలయం ఎదుట విధులు బహిష్కరించి అర్ధనగ్న ప్రదర్శన తో నిరసన వ్యక్తం చేశారు. శివ ప్రసాద్ మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 13 నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నామని హెచ్చరించారు. బుధవారం జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఎస్.అజ య్ కుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్తిబాబు, జి.రమేష్, కె.గోవింద రాజు, వి.ప్రసాద్, పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## పి-4 సర్వే నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి - మామిడికుదురు

పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో పి- 4 సర్వే నిర్వహణపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ నెల పదవ తేదీ నాటికి పి ఫోర్ సర్వే పూర్తిచేసిన ఉద్యోగులను రిలీవ్ చేస్తారని మండల ప్రత్యేక అధికారి డిఎల్‌డిఒ జె.వేణుగోపాల్ సూచించారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



రామచంద్రపురం పట్టణంలో వైఎస్ఆర్ జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ సిఎం వైఎస్. రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం వైసిపి శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**రామచంద్రపురం:** సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పార్టీ నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పిల్లి సూర్యప్రకాష్ కొనియాడారు. రామచంద్రపురం లో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతిలో భాగంగా ఆయన విగ్రహానికి గజమాలను వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో 60 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, గాదంశెట్టి శ్రీదేవి, ఎంపిపి అంబటి భవాని, పంపన నాగమణి, జడ్‌పిటిసి సభ్యుడు మెర్నీడి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పెట్టా శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, ఎల్లమెల్లి సతీష్ కుమారి, చిల్లె నాగేశ్వరరావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు మండల కన్వీనర్స్,మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు. **అమలాపురం:** హై స్కూల్ సెంటర్ నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, వైసిపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, జడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, ఎంపిపి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** మండపేటలో నిర్వహించిన వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతిలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్, షేక్,షేక్ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, సొసైటీ మాజీ చైర్మన్ పెంకే గంగాధరం వైసిపి నాయకులు తదితరులు, పాల్గొన్నారు. **కపిలేశ్వపురం:** స్థానిక బస్టాండ్ సమీపంలో పార్టీ నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల వైసిపి అధ్యక్షులు గూటం సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పలివెల మధులను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. **అయినవిల్లి:** ముక్తేశ్వరం సెంటర్లో పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆలమూరు:** వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అలాగే ఆలమూరులో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచ్ నేలపూడి లావణ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు నేతత్వంలో స్థానిక బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ జయంతి వేడుకలను జరిపారు. అనంతరం సేవా సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గా భవాని, ఎంపిటిసి సభ్యురాలు ఉన్నమట్ల విజయకుమారి, కోలా నాని, నాతి కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధపార్కు ఆవరణలో వైసిపి ఆధ్వర్యంలో జరిగిన వైఎస్ఆర్ జయంతిలో మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ పాల్గొన్నారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శంకర రావు, పెయ్యిల చిట్టిబాబు, రాయపరెడ్డి జానకి రామయ్య బొంతు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట**: నిరుపేదల ఆశాజ్యోతి వైఎస్ఆర్ అని పి గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాస్ పేర్కొన్నారు. అంబాజీపేట బస్టాండ్ వద్ద మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. వైఎస్ఆర్ గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, వైసిపి రాష్ట్ర, నియోజకవర్గ, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** స్థానిక బాలయోగి పార్కులో వైఎస్ఆర్ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు, ఎపిసిసి సభ్యులు చీకట్ల అబ్బాయి, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ అయితాబత్తుల సుభాషిణి, పిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి,మాజీ ఎంపిపి జోగి అర్జునరావు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **కాట్రేనికోన:** కాట్రేనికోన ఓల్డ్ ఐనాపురం వంతెనపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అన్ని గ్రామాల్లోనూ వైసిపి నాయకులు వైఎస్ఆర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నల్లా నరసింహమూర్తి ,గంటి వెంకట సుధాకర్, ధర్మారావు, కోలాటి సత్యం, మల్లాడి ఆదినారాయణ,మోకా చంద్ర నాగరత్నం పలువురు నాయకులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరంలో వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాసరావు, మామిడి కుదురులో మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, అప్పనపల్లిలో కంకిపాటి సూర్యారావు ఆదిలక్ష్మి మెమోరియల్ కార్యాలయము వద్ద డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు వైఎస్ఆర్ జయంతిలో పాల్గొన్నారు.



అంబాజీపేటలో వైఎస్ఆర్ విగ్రహం వైసిపి శ్రేణుల నివాళి

## మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పాఠశాలలు, కళాశాలలకు వంద మీటర్ల దూరంలో కిరాణా, కిళ్లీ తదితర షాపుల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. మంగళవారం పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.

**ముమ్మిడివరం:** పాఠశాలలు, కళాశాలలకు వంద మీటర్ల దూరంలో ఉన్న కిరాణా షాపుల్లో పొగాకు ఉత్పత్తులు, గుట్కా,గంజాయి వంటి నిషిద్ధ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్ కుమార్ హెచ్చరించారు. నగర పంచాయతీ పరిధిలోని పలు పాఠశాలల,కళాశాలల పరిధిలో మంగళవారం ఆపరేషన్ సేఫ్టీ జోన్ లో భాగంగా స్థానిక ఎస్ఐ డి జ్వాలా సాగర్ ఆధ్వర్యంలో పలు కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించారు **ఉప్పలగుప్తం:** మండలంలోని ఆయా గ్రామాలలో విద్యాసంస్థలకు 100 మీటర్లు దూరంలో ఉన్న బడ్డీ షాపులలో ఎస్ఐ సిహెచ్. రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చేపట్టారు.పలు షాపుల్లో అమ్ముతున్న సిగరెట్ వంటి మత్తు పదార్థాలను స్వాధీన పరుచుకుని షాపు యజమానులకు జరిమానాలు విధించారు. ఆయన వెంట విఆర్ఒ వి.ప్రసాద్,పోలీస్ సిబ్బంది ఉన్నారు. **కాట్రేనికోన:** కందికుప్ప, దొంతికుర్రు కాట్రేనికోన, చెయ్యేరు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ దగ్గర ప్రాంతాల్లో పాన్ షాపుల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పదిమందిపై కేసులు నమోదు చేసి రూ.2000 అపరాధ రుసుము విధించినట్లు ఎస్ఐ అవినాష్ తెలిపారు. **రామచంద్రపురం:** కె.గంగవరం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ కు 100 మీటర్ల దూరంలో ఉన్న కిల్లి షాపులు, వ్యాపార దుకాణాలను అకస్మాత్తుగా కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా మంగళవారం తనిఖీ చేశారు. ఆ షాపు లలో సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తున్న వారికి పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. విద్యార్థులకు సిగరెట్లు గుట్లు అమ్మ కూడదని హెచ్చరించి, జరిమానా విధించామని ఎస్ఐ తెలిపారు. కిల్లి షాపుల్లో మాదకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. **రావులపాలెం:** విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు కట్టడి చర్యలు తీసుకోవటం జరుగుతుందని టౌన్ సిఐ శేఖర్ బాబు తెలిపారు. స్థానిక బడ్డీ షాపులను టౌన్ సిఐ శేఖర్‌బాబు, సిబ్బంది తనిఖీ నిర్వహించారు. యువత మత్తు పదార్థాల వినియోగం పలు విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో ఉన్న బడ్డి షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు దుకాణాలలో నిషేధిత మత్తు పదార్థాలైన గుట్కా, సిగరెట్, పాన్ మసాలా ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించి వాటిని సీజ్ చేసి సంబంధిత షాపు యజమానులపై జరిమానాలు విధించారు. **మండపేట.**మండపేట టౌన్ సిఐ డి.సురేష్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలకు, 100 మీటర్ల దూరంలో ఉన్న షాపులు,బడ్డీ షాపులను తనిఖీ చేశారు. పలు షాపుల్లో అమ్ముతున్న మత్తుపదార్థాలు, సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలాలను స్వాధీన పరచుకుని షాపు యజమానులకు ఫైన్ విధించారు.

## కార్టూ'నిజం'





## సంపూర్ణ పారిశుధ్యంతో డెంగీ నిర్మూలన



లూటుకుర్రు పిహెచ్‌సిలో వైద్యారోగ్యశాఖ ర్యాలీ

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పి డెంగీని పూర్తిగా నిర్మూలించాలని లూటుకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతి అన్నారు. డెంగీ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం డెంగీ వ్యాధి వ్యతిరేక మాసోత్సవాల ఆవశ్యకతను ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో రాజోలు సబ్ యూనిట్ ఆఫీసర్ వై. ఆదినారాయణ, ఎంపిహెచ్ఇఒ డివివి.ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ రాజేంద్ర బాబు, వెల్త్ అసిస్టెంట్లు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

### డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

**ఐ.పోలవరం:** జి.వేమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పాతఇంజరం-వడ్డి చెరువు వద్ద మంగళవారం జాతీయ డెంగీ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహి ంచారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్, వ్యాధులు డెంగీపై పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జి.వేమవరం ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి అలేఖ్య, ఎంఎల్‌హెచ్‌పి యమునా, ఎఎన్ఎం అనంతలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కె.వెంకటరమణ, ఆశా కార్యకర్త దుర్గ తదితరులు పాల్గొన్నారు.



పాతఇంజరం-వడ్డి చెరువు లో అవగాహనా ర్యాలీ

## ఉద్యాన శాఖతో ఉపాధి హామీ అనుసంధానం

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉద్యాన శాఖతో ఉపాధి హామీ చట్టంను అనుసంధానం చేస్తూ కూటమి ప్రభుత్వం రైతులకు ఆదాయాన్ని పెంచే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతోందని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. మాచవరం శివారు పోతాయిలంకలో రైతు ముత్యాల సత్యనారాయణ (జమ్మీలు) తోటలో కోకో మొక్కలు నాటి కార్యక్రమం ఆయన ప్రారంభించారు. మండల పరిధిలో 73.5 ఎకరాలలో 41 మంది రైతులకు 1146 కోకో మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధి హామీ ఎపియం కృష్ణ, సిబ్బందిని ఎంఎల్ఎ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, రవణం రాము, ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీలో మొక్కలు నాటితే ఆర్థిక భరోసా

**ఆలమూరు:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో రైతులంతా తమ భూమిలో మొక్కలు నాటి ఆర్థిక భరోసా పొందాలని ఇంచార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. జొన్నాడలో ఉపాధి హామీ చట్టంలో అర్హత సాధించిన రైతు పొలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిడిఒ రాజు మండలంలో మొదటగా తాడి సూర్యప్రభ పొలంలో తైవాన్ జామ మొక్కలు నాటారు. కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ చౌదరి, ఆలమూరు నీటి సంఘం అధ్యక్షుడు వైట్ల గంగరాజు, ఏపీవో అరుణకుమారి, ఉపాధి టెక్నికల్ కన్సల్టెంట్ ప్రకాష్, కార్యదర్శి సుభాష్,కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పశు వైద్యులు శ్రీనివాస్ మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

వెటర్నరీ ఎపి నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మండలంలోని పినపళ్ల గ్రామీణ పశు వైద్యులు ఈదల శ్రీనివాస్(61) మంగళవారం మృతి చెందారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరం ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. శ్రీనివాస్ మృతి పట్ల కొత్తపేట, మండపేట ఎంఎల్ఎలు బండారు సత్యానందరావు, వేగుళ్ల జోగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ ఎడి లు డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

## వ్యాపారవేత్త లక్ష్మణమూర్తి మృతి

ప్రజాశక్తి, - కపిలేశ్వరపురం

అంగర గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాసరి లక్ష్మణమూర్తి(81) సోమవారం రాత్రి వృద్ధాప్యంతో మృతి చెందారు. గతంలో ఆయన ఉపసర్పంచిగా, ఆర్యవైశ్య సంఘం కమిటీకి 25 సంవత్సరాల పాటు పని చేశారు. ప్రస్తుతం ఆయన శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా పనిచేస్తున్నారు. ఆయనకు దాసర ప్రభాకర్ సుబ్బారాయుడు, పట్టాభి రామస్వామి కుమారులు ఉన్నారు. ఆయన మతి పట్ల గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు అడ్డాల శ్రీనివాస్, తదితరులు, సంతాపం వ్యక్తం చేశారు.

## నేరాలు ఘోరాలు

### బైకుల చోరీపై కేసుల నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో రెండు ప్రాంతాల్లో రెండు బైకులు చోరీ గురైన ఘటనపై మంగళవారం కేసులు నమోదయ్యాయి. పట్టణంలో ఇందిరమ్మ కాలనీకి చెందిన గోడా సుందర్ సింగ్ అనే వ్యక్తి 15 రోజుల క్రితం మోటార్ సైకిల్ ఇంటిదగ్గర పార్కింగ్ చేసి విజయవాడ బంధువుల ఇంటికి వెళ్లారు. మంగళవారం తిరిగి వచ్చేసరికి మోటార్ సైకిల్ చోరీకి గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేసినట్లు సిఐ పి.విశ్వం తెలిపారు. సుందర్ సింగ్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అవంతి ఫీడ్స్ ఫ్యాక్టరీ గేటు ఎదురుగా ఉన్న ప్రాంతంలో బొల్లా కనకదుర్గ ప్రసాద్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ సోమవారం రాత్రి చోరీకి గురైంది. ఇంటి బయట పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్ తెల్లవారి లేసి చూసేసరికి కనిపించడం లేదని బాధితుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు.

### వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో 13వ వార్డుకు చెందిన చింతా సూర్యనారాయణ ఈనెల మూడో తేదీ నుంచి కనిపించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో సూర్యనారాయణ హైదరాబాదులో చికిత్స పొందుతున్నట్లు అతని సోదరి లావేటి రమణ తెలిపారు. మూడో తేదీ ఉదయం రామమహేంద్రవరం వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని రమణ మంగళవారం ఫిర్యాదు చేసిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. వ్యక్తి ఆచూకీ తెలిసినవారు 9440796622కు సమాచారం ఇవ్వాలన్నారు.

### గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

జూన్ 28వ తేదీ రాత్రి కొవ్వూరు పట్టణ శివారు కృష్ణాపాదం చెరువు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని 108 వాహనంలో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ ఎం.దుర్గారావు తెలిపారు. వీఆర్ఓ కుందేటి మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్నిరాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపరిచినట్లు ఆయన తెలిపారు. మృతుడు బిచ్చగాడిగా భావిస్తున్నట్లు తెలిపారు. అతని వివరాలు లభ్యం కాలేదన్నారు.

### రోడ్డు ప్రమాదంలో భార్య మృతి -భర్త, ఇద్దరు పిల్లలకు గాయాలు

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని పటవల జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా, ఆమె భర్త, ఇద్దరు పిల్లలకు గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఇంజరం గ్రామానికి చెందిన దడాల చంద్రశేఖర్ భార్య, ఇద్దరు చిన్నారులతో మోటారు సైకిల్‌పై కాకినాడ ఆసుపత్రికి బయలుదేరారు. పటవల వచ్చే సమయానికి వెనక నుంచి ఆయిల్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో భార్య దడాల ఝాన్సీరాణి(28) అక్కడికక్కడే మృతి చెందగా, భర్త చంద్రశేఖర్ పెద్ద కుమారుడు అభినవ్ దీక్షిత్, ఐదు నెలల రెండో కుమారునికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన ముగ్గురిని 108లో కాకినాడ ప్రభుత్వా సుపత్రికి తరలించారు. కోరంగి పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. కోరంగి ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలోని కుమ్మర వీధిలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం జరిగిన ఈ దాడిలో గుబ్బల వీరఆదివిష్ణును సారాతో అరెస్ట్ చేసినట్లు సిఐ రామ్మోహనరావు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో కాకినాడ నార్త్ ఎస్ఐ ఎంవిబి.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### 11 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరం సర్కిల్ పోలీసులు దాడి చేసి 11 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. సిఐటి టి.గణేష్ తెలిపిన వివరాల మేరకు కడియం సిఐ వెంకటేశ్వరరావు, ధవళేశ్వరం ఎస్ఐ హరిబాబు, ఈగల్ టీమ్‌తో కలిసి ఈ ఆపరేషన్ నిర్వహించామని సిఐ గణేష్ తెలిపారు. ధవళేశ్వరంలోని స్థానిక పివిఆర్ లే-అవుట్‌లో కొంతమంది వ్యక్తులు పెద్ద మొత్తంలో గంజాయిని కలిగి ఉన్నారనే సమాచారంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. వెంటనే బృందాలుగా ఏర్పడి దాడి చేసి ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి 11 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - రామచంద్రపురం

పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యతని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని వెల్ల గ్రామంలో రూ.2.50 లక్షల వ్యయంతో 200 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు మంగళవారం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సత్యనారాయణ, ఎపిఒ గణపతి, ఎంపిడిఒ పద్మజ్యోతి, నరేగా అధికారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు మొక్కల పంపిణీ**

**కాట్రేనికోన**: ఉపాధి హామీ చట్టం ద్వారా రైతులకు ఉచితంగా ఉద్యానవన మొక్కలను ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. కందికుప్ప గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రైతులకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు, నాగిడి నాగేశ్వరరావు, గుత్తుల సాయి, ఆకాశం శ్రీనివాస్, ఉపాధి సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:** రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పొలాల్లో పూలు మరియు పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలో లొల్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల కట్టారి లక్ష్మీనారాయణ పంట పొలంలో మంగళవారం సర్పంచ్ కాయల జగన్నాథం అధ్యక్షతన ఉపాధి హామీ చట్టంతో పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమము నందు ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకట రామన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ద్వారా రాష్ట్రం ప్రభుత్వం చేపడుతున్న రైతుల పొలాలలో పండ్ల తోటల పెంపకం తో రైతులు అధిక లాభాలు సాధించవచ్చని, వాటిని సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. జెడ్.మేడపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన రైతుల పొలాల్లో పండ్ల తోటలు పెంపకం కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



వెల్లలో మొక్కలు నాటిన ఎంపీ హరీష్, మంత్రి సుభాష్

## పలుచోట్ల సుపరిపాలనలో తొలి అడుగు



వెదురుపాకలో సిసి రోడ్డు, డ్రైన్ల ప్రారంభించిన ఎంఎల్ఎ వేగుళ్ళ

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో మంగళవారం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మండపేట:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాయవరం మండలం, వెదురుపాక, లొల్ల, మండపేట11, 29వ వార్డులలో టిడిపి అర్బన్ కమిటీ చైర్మన్, ఎంఎల్ఏ వేగుళ్ళ జోగేశ్వరరావు పర్యటించారు వెదురుపాక గ్రామంలో రూ.29 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీలను ఎంఎల్ఏ ప్రారంభించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని బూతు నెంబర్ 13 వార్డ్ కన్వీనర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కాశి రామచంద్ర రావు ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ పిల్లి నాగరాజు, మాదేటి వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** పొదలాడ పంచాయతీ పరిధిలోని జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి చెల్లిబోయిన శ్రీనివాస్, పొదలాడ సర్పంచ్ కడలి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కందికుప్ప గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసామన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి గుత్తుల సాయి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ ఆకాశం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కందికుప్పలో పాల్గొన్న ఎంఎల్ఎ సుబ్బరాజు

## అగ్ని ప్రమాద బాధితులకు గుడ్‌సీడ్ సాయం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్




సాయంఅందజేస్తున్న సర్పంచ్, ఫౌండేషన్ సభ్యులు

కామనగరువు పంచాయతీ జంగంపాలెంలో ఈ నెల 6న జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. అగ్ని ప్రమాదంలో వాసంశెట్టి పెద్దిరాజు,కుంచే శాంతమ్మ కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు,గుడ్ సీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుంచే రమణారావు బాధిత కుటుంబాలకు సాయం అందించారు. బాధిత కుటుంబాలకు సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ చేతులమీదుగా బియ్యం, వంట సామగ్రి, నిత్యావసరాలు, దుస్తులను గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. సాయం అందించిన రమణారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, గ్రామ పెద్దలు చొల్లంగి శ్రీనివాస్, పెద్దింశెట్టి ప్రకాష్, కొప్పిశెట్టి వీరంశెట్టి, కుంచే మోహన్, మెండి ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాస రావు, గంటా లక్ష్మీ ప్రసాద్, కుంచే అర్జున్, పరమట రాజేష్, నెల్లి ప్రసాద్, కుంచే రాజు, పరమట మురళీ కృష్ణ, పరమట నాగరాజు, ముత్తాబత్తుల గణేష్, బల్లా చిన రాజా, విప్పర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో మండపేటకు మొదటిస్థానం

ప్రజాశక్తి - మండపేట

పారిశుధ్య నిర్వహణ లో మండపేట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ ఛైర్మన్ పతివాడ నూక దుర్గారాణికి వైసిపి నేతలు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు . మంగళవారం మండపేట మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో దుర్గారాణికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. కార్యాక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, పట్టణ వైసిపి మాజీ అధ్యక్షులు ముమ్మిడివరపు బాపిరాజు, నీలం దుర్గ, షేక్ అలీఖాన్ బాబా, ఎర్రగుంట అయ్యప్ప, సాధనాల శివ భగవాన్, పేరూరి మాధవి, కొమ్మోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి - ఆలమూరు

కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసిపి నాయకుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిడిపి మహిళా నాయకురాలు దండంగి ఖండించారు. మంగళవారం ఆమె మండలంలోని చింతలూరులో మీడియాతో మాట్లాడుతూ మహిళలంటే వైసిపి వారికి ఎంత చులకన భావమో గతంలో చూసామని ఇప్పటికీ వైసిపి నాయకులు అదే తీరును కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికై గోదావరి నది తీరం వెంబడి ఆరు అడ్వెంచర్ టూరిజం పాయింట్ల అభివృద్ధికి టెండర్లు పిలిచామని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ పర్యాటక రంగ, అడ్వెంచర్ టూరిజం ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి టెండర్ ప్రతి పాదనలపై సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి తీ రం వెంబడి దిండి గ్రామంలో మూడు పాయింట్లు దిండి- అంతర్వేది మధ్య ఒక పా యింట్ను అంతర్వేదిలో ఒక పాయింట్ ఆత్రేయపురంలో మరొక పాయింటును ఎంపిక చేశామన్నారు. ఈ పాయింట్లలో ఏజెన్సీలు వాటర్ యాక్టివిటీ అడ్వెంచర్ కార్యక్రమాల విధివిధానాలపైనివేదిక రూపొం దించుకొని ఈ నెల 15న హాజరు కావాలని ఆదేశించారు. సీ ప్లేన్ మరియు బోటింగ్ ఆక్టివిటీ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలపై మూడు ఏజెన్సీలు స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అడ్వెంచర్ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అదేవిధంగా స్టాండర్డ్ ఆఫ్ ఆపరేషన్, మరియు సెక్యూరిటీ పరంగా తీసుకునే భద్రతా ప్రామాణిక చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఫ్రీక్ అవుట్ ఏజెన్సీ దిండిలో మూడు పాయింట్లను ఎంపిక చేసిందన్నారు. ఆత్రేయపురం శివ శంకర వాటర్ స్పోర్ట్స్ వారు ఆత్రేయపురంలో ఒక పాయింట్ను, అంతర్వేది బోటింగ్ వారు ఒక పాయింట్ను ఎంపిక చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వే శ్వరరావు, మూడు కంపెనీల ప్రతినిధులు పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు పవన్ కుమార్ జిల్లా పర్యాటక శాఖ అధికారి అన్వర్, పర్యాటక శాఖ బోటింగ్ అధికారి గంగ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధుల మంజూరు

ప్రజాశక్తి -ముమ్మిడివరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధుల నుంచి రూ. కోటి నిధులు మంజూరు అయినట్లు అమలాపురం ఎంపీ గంటి హరీష్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కెనరా బ్యాంకు రీజినల్ అధికారి గణేష్, ఎంఎల్ఎ సుబ్బరాజులతో కలిసి ఆయన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొద్ది రోజుల క్రితం కెనరా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.సత్యనారాయణ రాజుతో చర్చించామన్నారు. ఆయన స్పందించి తక్షణమే రూ. కోటి సి ఎస్ ఆర్ నిధులను మంజూరు చేశారని తెలిపారు.

## పెరుగుతున్న వరద నీటి ప్రవాహం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది కి వరద నీటి ప్రవాహం రోజు రోజుకు పెరుగుతోంది. దీంతో కోటిపల్లి వద్ద గౌతమి గోదావరి నది ఉధతంగా ప్రవహిస్తోంది..గోదావర వరద నీటి ప్రవాహం పెరుగుతుండడంతో ఏటిగట్లపై ఇప్పటికే రెవిన్యూ అధికారులు గోదావరి హెడ్ వర్క్స్ అధికారులు సమస్యాత్మక ప్రాంతాలను గ్రామాలను గుర్తించారు వరద నీటి ప్రవాహం పెరిగితే పడవ ప్రయాణాలను నిలిపివేయాల్సి ఉంటుంది.

## విద్యాలయాల పరిధిలో పొగాకు అమ్మకాలు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

విద్యాలయాలైన పాఠశాలలు, కళాశాలలకు వంద మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు నిర్వహించే షాపుల యజమానులపై చర్యలు తీసుకుంటామని సఖినేటిపల్లి ఎస్ఐ దుర్గా శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని సఖినేటిపల్లి, రామేశ్వరం, అంతర్వేదిపాలెం తదితర గ్రామాలలో పాఠశాలలు, కళాశాల పరిధిలో గల కూల్ డ్రింక్ షాపులు, పాన్ షాపులలో తన సిబ్బందితో కలసి ఎస్ఐ తనిఖీలు నిర్వహించారు . పొగాకు ఉత్పత్తులు, సిగరెట్లను అమ్మకాలు చేస్తున్న వివిధ గ్రామాలలో మొత్తం 8 షాపుల యజమానులకు ఒక్కొక్కరికి రూ.200 చొప్పున జరిమానా విధించారు. పాఠశాలకు 100 మీటర్ల పరిధిలోగల షాపులో సిగరెట్లు, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ తతెలిపారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత

ప్రజాశక్తి - అయినవిల్లి

స్థానిక ముక్తేశ్వరం జడ్‌పి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మార్చి నెలలో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీపరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను మంగళవారం అందించారు.





















### ఇరువురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో శ్రీనివాసపురం పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఆటోను వెనుక వస్తున్న బివిసి కళాశాల బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తాళ్లపూడికి చెందిన ఆటో డ్రైవర్ టి.నాగరాజు, ఆటోల ప్రయాణిస్తున్న కొంపల్లి రాంబాబు తీవ్రంగా గాయపడ్డారు. రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ ఆర్.సాంబమూర్తి తెలిపారు.

### పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

మండలంలోని తూరంగి గ్రామంలోని ఒక ఇంటిలో నిల్వ చేసిన 11,335 కేజీల పిడిఎస్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సామర్లకోట మండలం వికె.రాయపురం గ్రామానికి చెందిన అమలకోట వరహాలు, తలారి వీరబాబులకు చెందిన బియ్యంగా అధికారులు గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసం ఇంద్రపాలెం పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సివిల్ సప్లయి డిటి మర్రి వీరాస్వామి తెలిపారు.

### రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - రాజోలు

కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో కలిపి రూ.20 వేల లు రైతు భరోసా ఇస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసిన కూటమి ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఐ ఇంచార్జ్ దేగ. ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం మలికిపురం లో మహాసభ నిర్వహించారు.